# BT -25
# Self Assessment Model Paper -3 (2024-25)
## TELUGU - valution

CLASS :X  ఎన్. పార్థ సారథి — పాఠశాల సహాయకులు (తెలుగు) — 9866647047 Time: 60Mins

### I. అవగాహన - ప్రతిస్పందన : (8 మా)

**1. కింది పరిచిత పద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి** **4 మా**

అ) దేశ వైశాల్యము అర్థసిద్ధికి మూలము

ఆ) నేల చిన్నదైతే చెరువులను, కాలువలను త్రవ్వించాలి

ఇ) పేదవాళ్ళ ఆర్థిక స్థితిని మెరుగుపరిస్తే అర్థధర్మాలు పెరుగుతాయి

ఈ) ఒక అర్థవంతమైన ప్రశ్నను రాసినందులకు ఒక మార్కు ఇవ్వవలెను

**2. కింది అపరిచిత గద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి** **4 మా**

అ) బుడమేరు వరదలో చిక్కుకున్న బాధితులకు ఆహారం, ఔషధాలు అందించడానికి డ్రోన్లు ఉపయోగపడ్డాయి.

ఆ) డ్రోన్లు పనులను వేగంగా సులభంగా నిర్వహిస్తున్నాయి.

ఇ) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ నిరుద్యోగ యువతకు డ్రోన్ల వినియోగంపై శిక్షణను ఇస్తున్నాయి.

ఈ) ఒక అర్థవంతమైన ప్రశ్నను రాసినందులకు ఒక మార్కు ఇవ్వవలెను

### II. వ్యక్తీకరణ — సృజనాత్మకత: (16 మా)

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **2 X 4 = 8 మా**

**3. "యుద్ధ విజేత" పాఠ్యభాగ కవిని గురించి రాయండి**

**కవి** : నేతల ప్రతాప్ కుమార్

**కాలం** : 13 ఆగస్ట్ 1965 - 8 జూన్ 2021

**జన్మస్థలం** : విజ్జేశ్వరం, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా (పూర్వపు పశ్చిమగోదావరి)

**తల్లిదండ్రులు** : శాంతకుమారి, సత్యం

**రచనలు** : పాలకంకి, దళితనానీలు, అన్నంగిన్నె, భీంపాలరాగం, పుట్టినరోజు ఒక్కటే, బౌద్ధభాషితాలు, బుద్ధిజం-శాస్త్రీయత, నాభూమికి నేనే, సమతావసంత గానం, పిల్లలకోసం అంబేడ్కర్ కథ, నాగపూర్ యాత్ర వగైరా

**పురస్కారాలు** : విమల శాంతి జాతీయ కవితా పురస్కారం

**ప్రసిద్ధిపొందిన రచన** : 'సమతావసంత గానం' కవితా సంపుటి

**4. "నాటకం" ప్రక్రియను గురించి రాయండి**

దశవిధ రూపకాల్లో నాటకమే ఉత్తమమైనదని సద్విమర్శకుల అభిప్రాయం. "**కావ్యేషు నాటకం రమ్యం**" అని మన అలంకారికులు చెప్పడాన్ని బట్టి ప్రక్రియలన్నింటిలోను నాటకమే గొప్పదని చెప్పవచ్చు. సమస్త సాహితీ ప్రక్రియల సమాహారం

నాటకం. ఇతర సాహిత్య ప్రక్రియల లక్షణాలు ఇందులో ఇమిడిపోయి ఉండడం వల్ల నాటక ప్రక్రియ అగ్రస్థానం పొందింది. నటుల చేత ప్రదర్శింపబడేది నాటకం. నాటకంలో నాలుగు నుంచి పది వరకు అంకాలు ఉంటాయి. నాటకంలో సంభాషణలకి, అభినయానికి, నటుల హావ, భావ ప్రదర్శనకి అవకాశం ఉంటుంది. దీనిలో రస పోషణ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుంది.

**కింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం రాయండి    1 x 8 = 8 మా**

**5.మీ ఊరిలో జరిగే నాటక ప్రదర్శనకు ప్రేక్షకులకు ఆహ్వానం పలుకుతూ కరపత్రాన్ని తయారు చేయండి.**

**నాటక ప్రదర్శనకు ఆహ్వానం పలుకుతూ కరపత్రం**

## కరపత్రం

## కన్యాశుల్కం నాటక ప్రదర్శనకు ఆహ్వానం

**కావ్యేషు నాటకం రమ్యం** **నాటకాంతం హి సాహిత్యం**

***గౌరవనీయులైన ప్రేక్షకులారా !***

తెలుగు నాటక రంగంలో సంచలనం సృష్టించిన "కన్యాశుల్కం" నాటకం ప్రస్తుతం మన అద్దంకి లో ప్రదర్శించబడుతోంది. వ్యంగ్యం, హాస్యం మేళవించి సాగే ఈ నాటకం ఒక గొప్ప సాంఘిక నాటకంగా పేరుగాంచింది. ఈ నాటకం ద్వారా రచయిత గురజాడ అప్పారావు గారు అనాటి సమాజంలో ఉన్న దురాచారాలను ఎత్తి చూపించారు. ముఖ్యంగా బాల్యవివాహాలను తీవ్రంగా ఖండిస్తూ, ఆ దురాచారం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. ప్రముఖ రచయిత శ్రీశ్రీ గారు "కన్యాశుల్కం" నాటకం ప్రపంచ సాహిత్యంలోనే ఒక అద్భుతమని ప్రశంసించారు. అటువంటి నాటకం మన గ్రామంలో ప్రదర్శించబడుతుంది.

వేదిక : రామాలయం, అద్దంకి

ప్రారంభ సమయం: 28-01-2025 , రాత్రి 7 గంటలకు

ఆహ్వానం : నాటక ప్రియులందరూ.

ప్రవేశ రుసుము : ఉచితం

తేదీ: 26 -01 -2025

ప్రతులు : 1000

ఇట్లు,

ప్రశాంతి నాటక సంఘం, అద్దంకి

(లేదా)

యుద్ధాల వలన వచ్చే నష్టాలను, శాంతి వలన చేకూరే ప్రయోజనాలను పట్టిక రూపంలో రాయండి.

| యుద్ధ నష్టాలు | శాంతి ప్రయోజనాలు |
|---|---|
| 1. యుద్ధం వలన జన నష్టంతో పాటు, ఆర్థిక వ్యవస్థలో గందరగోళం ఏర్పడుతుంది. | 1. శాంతియుతమైన జీవనం ద్వారా సమాజం ఆనందంగా ఉంటుంది. |
| 2. యుద్ధం సామాన్య జనంపైన ప్రగాఢమైన ప్రభావం చూపిస్తుంది. | 2. ప్రాణ, ఆస్తి నష్టాలు ఉండవు. |
| 3.యుద్ధరంగంలో పోరాడిన సైనికులు చనిపోతారు. మరికొందరు గాయపడి అంగవైకల్యంతో బాధపడతారు. | 3. సామాన్య జనం సంతోషంగా జీవిస్తారు. |
| 4. సమాజ ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతింటుంది. అసమానతలు పెరుగుతాయి. | 4. సమాజ ఆర్థిక వ్యవస్థలో కుదుపులు ఉండవు. అసమానతలు కనిపించవు. |
| 5. అణ్వాయుధాలు, రసాయనిక ఆయుధాలు, మందు పాతరలు వంటి వాటి వినియోగం వల్ల ఆరోగ్యం అస్తవ్యస్తం అవుతుంది. | 5. సమాజంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. |
| 6. దేశాల మధ్య ఆధిపత్య భావజాలం పెరుగుతుంది | 6. దేశాల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉంటుంది. |
| 7. అనైతిక, అమానుష చర్యలు పెచ్చు మీరుతాయి. | 7. సమాజంలో నైతికత, మానవత్వం పరిఢవిల్లుతాయి. |
| 8. ప్రకృతి, పర్యావరణ సమతుల్యత నాశనం అవుతాయి. | 8. ప్రకృతి, పర్యావరణ సమతుల్యత చక్కగా ఉంటాయి. |
| 9. దేశాల మధ్య విదేశాంగ విధానం పట్ల అపనమ్మకం ఏర్పడుతుంది. | 9. విదేశాంగ విధానం పట్ల నమ్మకం పెరిగి పరస్పర సహకారం ఏర్పడుతుంది. |
| 10. పర్యాటకం (టూరిజం) తగ్గిపోతుంది. | 10. పర్యాటకం పెరిగి, యాత్రికుల సంఖ్య పెరుగుతుంది. |
| 11. వాతావరణం కలుషితం అవుతుంది. | 11. పరిశుభ్ర వాతావరణం ఉంటుంది. |
| 12. యుద్ధం అనాగరిక చర్య. | 12. శాంతి నాగరిక చర్య. |

III. **భాషాంశాలు : (11 మార్కులు)**

6.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| ఎ ఱుఁ గ | న గున్ స్వ | శ క్తి న | వ నీ శుఁ | డు నా లు | గు పా ళ్ళు | మూఁడు,పా |
| న | జ | భ | జ | జ | జ | ర |

- **చంపకమాల**

7. మిక్కిలి ఆసక్తితో విను — అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు

8. తర్జుమా = అనువాదం

9. బృందం = సమూహం, గుంపు ( పర్యాయ పదాలు)

10. ముత్యము - ప్రకృతి

11. శరము = బాణము, రెల్లు, నీరు (నానార్థాలు)

12. సవర్ణదీర్ఘసంధి

13. శత్రువు యొక్క రాజ్యము

14. నాటక ప్రదర్శన జరగలేదు

# BT -19
# Self-Assessment Model Paper -3 (2024-25)
# TELUGU - valuation

CLASS: IX **ఎన్. పార్థ సారథి. పాఠశాల సహాయకులు (తెలుగు) — 9866647047** Time: 60Mins

## I. అవగాహన - ప్రతిస్పందన : (8 మా)

1. కింది పరిచిత పద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి 4 మా

అ) హంస సిద్ధార్థుని చేతిపై వాలింది

ఆ) గౌతముని కళ్ళల్లో ఆనంద భాష్పాలు జాలువారాయి

ఇ) సభలో ఉన్నవారందరు జయజయ ధ్వానాలు చేశారు

ఈ) ఒక అర్థవంతమైన ప్రశ్నను రాసినందులకు ఒక మార్కు ఇవ్వవలెను

**2. కింది పరిచిత గద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి 4 మా**

అ) రిచెల్ శ్రీ రూబెన్ పండితుని శిష్యురాలు

ఆ) బెర్లిన్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ శ్రీ హూబర్ పండితుడు

ఇ) రిచెల్ 15 సంవత్సరాలు సంస్కృత, పాళీ భాషలలో అధ్యయనం చేసింది

ఈ) ఒక అర్థవంతమైన ప్రశ్నను రాసినందులకు ఒక మార్కు ఇవ్వవలెను

## II. వ్యక్తీకరణ — సృజనాత్మకత: (16 మా)

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 2 x 4 = 8 మా**

**3. "తీర్పు" పాఠ్యభాగ కవిని గురించి రాయండి**

**పేరు** : జంధ్యాల పాపయ్యశాస్త్రి

**కాలం** : జననం 04.08.1912, మరణం : 21.06.1992

**తల్లిదండ్రులు** : మహాలక్ష్మమ్మ, పరదేశయ్య.